మన ప్రజాప్రతినిధి దినపత్రిక

శనివారం జూలై 19 2025



# సిద్దిపేటలో

## ముగిసిన రెండు రోజుల జర్నలిస్టుల తరగతులు




మనప్రజాప్రతినిధి//సిద్దిపేట జిల్లా: ఆధునిక యుగంలో జర్నలిజంపై సామాజిక ప్రభావం అధికమై, చరిత్రాత్మకమైన మార్పులు రావడం వల్ల వార్తల సేకరణలో కొత్త రూపం దాల్చాయని తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి అన్నారు శుక్రవారం సిద్దిపేట లోని విపంచి కళా వేదికలో నిర్వహించిన రెండు రోజుల పాత్రికేయుల శిక్షణ తరగతులకు ముఖ్య అతిధులుగా మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్ ఎల్ ఏ హరీష్ రావు, ప్రెస్ అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి, దిశా ఎడిటర్ మార్కండేయలు హజరైనారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, వార్తల సేకరణలో సామాజిక ప్రభావం వంటి అంశాలు పూర్తిగా కొత్త రూపం దాల్చాయని, ప్రతి జర్నలిస్ట్ సాంకేతికతను సమగ్రంగా తెలుసుకుంటే వార్తల సేకరణ సులభం అవుతుందని తెలిపారు, పాఠకుల వ్యక్తిగత అభిరుచులకు అనుగుణంగా వార్తలు ఉండాలని, తెలుగు వార్తలను సులువైన భాషలో వ్రాయాలని సూచించారు. త్వరలోనే మీడియా అకాడమీ ఆధ్వర్యంలో ఏఐ అనే అంశంపై సెమినార్ వర్క్ షాప్ ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు.సిద్దిపేట శాసనసభ్యులు మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ, రాజకీయ రంగంలోనైనా, మీడియా రంగంలో అయినా, ఇతర ఏ రంగంలోని వారు అయినా ప్రతినిత్యం సామాజిక మార్పులకు, అవసరాలకు అనుగుణంగా మనల్ని మనం తీర్చిదిద్దుకోవాలని అన్నారు. జర్నలిస్టులు క్షేత్రస్థాయిలో పర్యటించి అనేక వార్తలను సేకరించి,



ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉండి సేకరించిన వార్తలతో ప్రజల్ని ప్రభావితం చేస్తాయన్నారు. జర్నలిస్టులు శిక్షణ ద్వారా నైపుణ్యాలు పొంది ప్రజల మనన్నలను పొందేలా జర్నలిస్టులు ప్రతి విషయాన్ని విపులీకరించి సామాన్య ప్రజలకు అర్థమయ్యే రీతిలో వార్తలు రాయాలన్నారు.సమాజంలో యువత బెట్టింగ్, మరియు డ్రగ్స్ వంటి మత్తు పదర్తల బారినపడి,చెడిపోతున్నందున దానిని నిర్మూలించడానికి పరిశోధనాత్మక వార్తలు రావాల్సిన అవసరం ఉందన్నారు. ఇటీవల కాలంలో మైక్రో ఫైనాన్స్ ఆగడాలు ఎక్కువై వారి వేధింపులను తట్టుకోలేక బాధితులు అనేక అవస్థలు అవమానాలు చివరికి ఆత్మహత్యలకు దారి తీస్తున్నాయి అన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు సమాచార హక్కు చట్టం 2005 అనే అంశంపై సీనియర్ జర్నలిస్ట్, ఆర్టిఐ మాజీ కమిషనర్ దిలీప్ రెడ్డి, వార్త కథనాలు అనే ప్రత్యేక అంశంపై వివరించారు. దిశా ఎడిటర్ మార్కండేయ మాట్లాడుతూ మనం మాట్లాడే భాషాతోపాటు, వర్నించే విధానంలో తప్పొప్పులు తప్పుఒప్పుల దిద్దుబాటు ఎలా అనే అంశంపై వివరించారు. విశాలాంధ్ర ఎడిటర్ ఆర్.వి రామారావు పలు వార్త కథనాలను సంఘటనను బట్టి ఎలా రాయలో తెలిపారు.ఈ కార్యక్రమంలో శాసన మండలి సభ్యులు దేశపతి శ్రీనివాస్, మీడియా అకాడమీ కార్యదర్శి ఎన్. వెంకటేశ్వర రావు, తదితరులు పాల్గొన్నారు.